रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ నంబరు డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १. | नई दिल्ली | बुधवार | ९ अप्रैल, २०१४/११ | चैत्र | खंण्ड २३ |
| **No.1** | **New Delhi** | **Wednesday** | **9 April, 2014/11** | **Chaitra** | **Vol. 23** |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | బుధవారము | 9 ఏప్రిల్, 2014/11 | చైత్ర | సంపుటము 23 |

MINISTRY OF LAW AND JUSTICE
(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2014/Phalguna, 1935 Vijaya.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Land Ports Authority of India Act, 2010 (Act No.31 of 2010), (2) The Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Act No.23 of 2010), (3) The National Green Tribunal Act, 2010 (Act No. 19 of 2010) (4) The Prevention and Control of Infectious and Contagious Diseases in Animals Act, 2009 (Act No.27 of 2009) and (5) The Collection of Statistics Act, 2008 (Act No. 7 of 2009) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Text thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Text (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) భారత భూమార్గ ప్రాధికార సంస్థ చట్టము, 2010 (2010లోని 31వ చట్టము), (2) చికిత్సాపరమైన సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 23వ చట్టము), (3) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 (2010లోని 19వ చట్టము) (4) జంతువులలో సాంక్రామిక మరియు అంటువ్యాధుల నివారణ మరియు నియంత్రణ చట్టము, 2009 (2009లోని 27వ చట్టము) మరియు (5) గణాంకముల సేకరణ చట్టము, 2008 (2009లోని 7వ చట్టము) యొక్క తెలుగు అనువాదమును రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదమును ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010
## (2010లోని 19వ చట్టము)

[2010, జూన్ 2వ తేదీ]

వ్యక్తులకు మరియు ఆస్తులకు జరిగిన నష్టములకు సహాయమును మరియు నష్టపరిహారమును ఇచ్చుటకు, మరియు పర్యావరణకు సంబంధించిన ఏదేని న్యాయపరమైన హక్కును అమలుపరచుటతో సహా పర్యావరణ పరిరక్షణ మరియు అటవీ సంరక్షణ మరియు ఇతర సహజ వనరులకు సంబంధించిన కేసులను కట్టుదిట్టముగా మరియు శీఘ్రముగా పరిష్కరించుట కొరకు జాతీయ హరిత ట్రిబ్యునలును ఏర్పాటు చేయుటకైన మరియు దానికి సంబంధించిన లేక ఆనుషంగిక విషయములను నిబంధించుటకైన చట్టము.

మానవ పర్యావరణ యొక్క రక్షణ మరియు అభివృద్ధి కొరకు రాజ్యములు సముచిత చర్యలు తీసుకొనవలెననే పిలుపుపై 1972 జూన్ లో మానవ పర్యావరణపై స్టాక్ హోంలో జరిగిన ఐక్యరాజ్యముల సమ్మేళనములో భారతదేశము పాల్గొన్నది. అందులో తీసుకొన్న నిర్ణయాలలో భారతదేశం ఒక పక్షకారు అయినందుననూ; మరియు

కాలుష్యము మరియు ఇతర పర్యావరణ నష్ట బాధితుల దాయిత్వము మరియు నష్టపరిహారమునకు సంబంధించి నివారణ మరియు ప్రత్యుపాయం మరియు జాతీయ శాసనములను అభివృద్ధిపరచడంతోసహా న్యాయిక మరియు పరిపాలనా ప్రొసీడిం గుల నిమిత్తం కట్టుదిట్టమైన ప్రవేశ సౌలభ్యమును రాజ్యములు కల్పించవలెననే పిలుపుపై 1992 జూన్ లో రియోడీజనీరోలో పర్యావరణ మరియు అభివృద్ధిపై జరిగిన ఐక్య రాజ్యముల సమ్మేళనములో భారత దేశము పాల్గొని నిర్ణయములు తీసుకొనియున్నందుననూ; మరియు

సంవిధానపు 21వ అనుచ్ఛేదము క్రింద భారతదేశములో జీవన హక్కులో భాగంగా ఆరోగ్యకరమైన పర్యావరణమును అన్వయించుకొనవలెనని న్యాయిక తీర్పులో చెప్పబడి యున్నందుననూ; మరియు

పర్యావరణకు సంబంధించి బహుళార్థ-క్రమశిక్షణాత్మక అంశముల ప్రమేయమును దృష్టియందుంచుకొని మరియు పైన పేర్కొనిన సమ్మేళనములలో తీసుకొన్న నిర్ణయము లను శీఘ్రతరముగా అమలుపరచుటకు జాతీయ హరిత ట్రిబ్యునలు ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని భావించినందుననూ;

భారత గణరాజ్యపు అరువది ఒకటవ సంవత్సరములో, పార్లమెంటు ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

# అధ్యాయము - 1

## ప్రారంభిక

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 అని పేర్కొన వచ్చును.

(2) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన* అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2.(1) ఈ చట్టములో సందర్భాన్ని బట్టి అర్థం వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "ప్రమాదము" అనగా ఏదేని అపాయకరమైన పదార్థము లేక సాధన సామగ్రి లేక ఉత్పత్తి యంత్రాగారం లేక వాహనముతో వ్యవహరించునపుడు ఎవరేని వ్యక్తి నిరంతరంగా లేక అనియతముగా లేక పదే పదే మరణమునకు దారితీయు లేక గాయము లకు గురియగు లేక ఏదేని ఆస్తికి లేక పర్యావరణకు ముందుగా ఊహించని లేక అకస్మాత్తుగా లేక ఉద్దేశించని సంఘటనలతో కూడిన ప్రమాదము అనిఅర్థము; అయితే యుద్ధము లేదా పౌర అశాంతి కారణంగా జరిగిన ప్రమాదము ఇందులో చేరియుండదు;

(బి) "ఛైర్-పర్సన్" అనగా జాతీయ హరిత ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ అని అర్థము;

(సి) "పర్యావరణము" అను పదమునందు నీరు, గాలి, భూమి, మనుష్యులు, ఇతర ప్రాణముతోనున్న జంతుజాలము, మొక్కలు, సూక్ష్మ కణజాలము మరియు ఆస్తులలో మరియు మధ్యనున్న నీరు, గాలి, భూమి అంతర సంబంధాలు చేరియుండును;

(డి) "నిపుణుడైన సభ్యుడు" అనగా న్యాయిక సభ్యుడు కానట్టి మరియు 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద నిర్ధిష్టపరచబడిన అర్హతలను కలిగియుండి అట్లు నియమించబడినట్టి ట్రిబ్యునలు యొక్క సభ్యుడు అని అర్థము;

(ఇ) ఏదేని అపాయకరమైన పదార్థమునకు సంబంధించి "వ్యవహరించు" అనగా తయారీ, ప్రాసెసింగు, శుద్ధిచేయు, ప్యాకేజీ, నిల్వ, రవాణా, ఉపయోగము, సేకరణ, నాశనము, మార్పుచేయు, అమ్మజూపు, బదిలీ లేక అదేవిధమైనట్టి అపాయకరమైన పదార్థము అని అర్థము;

1986లోని 29వది
1991లోని 6వది.

(ఎఫ్) "అపాయకరమైన పదార్థము" అనగా పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986లో అపాయకరమైన పదార్థముగా నిర్వచించబడిన మరియు సార్వజనిక దాయిత్వ భీమా చట్టము, 1991 క్రింద కేంద్రప్రభుత్వముచే నిర్ధిష్టపరచబడిన లేక నిర్ధిష్టపరచబడు పరిమాణమునకు మించినట్టి ఏదేని పదార్థము లేక తయారీ అని అర్థము;

---

* 18-10-2010, ఎస్.ఓ.2569(ఈ), తేదీ 18.10.2010 ద్వారా

(జి) "హాని" అను పదములో ప్రమాదము వలన కలిగిన శాశ్వత, పాక్షిక లేక పూర్తి అంగవైకల్యం లేక అనారోగ్యము చేరియుండును;

(హెచ్) "న్యాయిక సభ్యుడు" అనగా 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడుటకైనట్టి అర్హతను కలిగియున్న ట్రిబ్యునలు సభ్యుడు అని అర్థము మరియు ఇందులో ఛైర్-పర్సన్ చేరియుండును;

(ఐ) "అధిసూచన" అనగా అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(జె) "వ్యక్తి" అను పదములో-

(i) వైయక్తిక వ్యక్తి,

(ii) అవిభక్త హిందూ కుటుంబము,

(iii) కంపెనీ,

(iv) ఫర్మ్,

(v) నిగమితమొనర్చబడిననూ లేకున్ననూ, వ్యక్తుల అసోసియేషను లేక వైయక్తిక నికాయము,

(vi) ఒక ట్రస్టు యొక్క ట్రస్టీ,

(vii) స్థానిక ప్రాధికారి, మరియు

(viii) పూర్వగామి ఉప ఖండముల క్రిందికి రానట్టి ప్రతియొక కృత్రిమ న్యాయిక వ్యక్తి,

చేరియుందురు;

(కె) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఎల్) "అనుసూచి" అనగా ఈ చట్టమునకు జతపరచబడిన అనుసూచీలు I, II, మరియు III లు;

(ఎమ్) "పర్యావరణకు సంబంధించిన ప్రాముఖ్యముగల ప్రశ్న" అను పదములో

(i) ఈ క్రింది వాటి ద్వారా ఒక వ్యక్తిచే ఒక నిర్దిష్ట శాసనాత్మక పర్యావరణ పరమైన బాధ్యత యొక్క ప్రత్యక్ష ఉల్లంఘన జరిగినపుడు,

(ఏ) వైయక్తికవ్యక్తి లేకవైయక్తిక సమూహాము కానట్టి ఇతర సమాజమంతా పర్యావరణపరమైన పారిణామికల ద్వారా ప్రభావితమైన లేక ప్రభావిత మగునట్లు కన్పించినచో; లేదా

(బీ) పర్యావరణమునకు లేక ఆస్తికి జరిగిన నష్టము యొక్క తీవ్రత ప్రాముఖ్యము కలిగినదైనచో; లేక

(సీ) ప్రజారోగ్యమునకు జరిగిన నష్టము విస్తృత పరిమాణంలోనున్నచో;

(ii) పర్యావరణపరమైన పారిణామికలు ఒక నిర్దిష్ట కార్యకలాపం లేక కాలుష్యము యొక్క అంశమూలము అయినచో

ఆ సంఘటనలు చేరియుండును;

(ఎన్) "ట్రిబ్యునలు" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలు అని అర్థము;

1923లోని 8వది. (ఓ) "కార్మికుడు" అను పదమునకు కార్మికుల నష్టపరిహార చట్టము, 1923లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును.

(2) ఈ చట్టములో ఉపయోగించబడి, అయితే నిర్వచింపబడని మరియు నీటి

1974లోని 6వది. (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974, నీటి (కాలుష్య నివారణ మరియు
1977లోని 36వది. నియంత్రణ) సెస్సు చట్టము, 1977, అటవీ (సంరక్షణ) చట్టము, 1980, వాయు (కాలుష్య
1980లోని 69వది. నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981, పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986,
1981లోని 14వది. సార్వజనిక దాయిత్వ బీమా చట్టము, 1991 మరియు జీవ వైవిధ్య చట్టము, 2002, మరియు
1986లోని 29వది. ఇతర పర్యావరణ సంబంధ చట్టములలో నిర్వచింపబడిన పదములు మరియు
1991లోని 6వది. పదబంధములకు ఆ చట్టములలో వరుసగా వాటికి ఇవ్వబడిన అర్థములనే కలిగియుండును.
2003లోని 18వది.

## అధ్యాయము - II
## ట్రిబ్యునలు స్థాపన.

ట్రిబ్యునలు స్థాపన. 3. ఈ చట్టముచే లేక దాని క్రింద ఒసగబడిన అధికారితా పరిధిని, అధికారములను మరియు ప్రాధికారమును వినియోగించుటకు కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి జాతీయ హరిత ట్రిబ్యునలు అని పిలువబడు ట్రిబ్యునలు నొకదానిని స్థాపించవలెను.

ట్రిబ్యునలు సంరచన. 4.(1) ట్రిబ్యునలు ఈ క్రింది వారితో కూడి యుండవలెను,-

(ఎ) పూర్తికాలిక ఛైర్-పర్సన్;

(బి) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు అధిసూచించునట్లుగా పది మందికి తక్కువ కాకుండా అయితే గరిష్టంగా ఇరవై మంది పూర్తికాలిక న్యాయిక సభ్యులు;

(సి) కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు అధిసూచించునట్లు పదిమందికి తక్కువ కాకుండా అయితే గరిష్ఠంగా ఇరవై మంది పూర్తికాలిక నిపుణులైన సభ్యులు.

(2) ట్రిబ్యునలు ఛైర్-పర్సన్, తాను అవసరమని భావించినట్లయితే, ట్రిబ్యునలు సమక్షమునందున్న ఒక ప్రత్యేక కేసులో విశేష పరిజ్ఞానము మరియు అనుభవము కలిగి యున్న ఒక వ్యక్తి లేక ఎక్కువ మంది వ్యక్తులను ట్రిబ్యునలులోని ఆ కేసులో సహాయ పడుటకు ఆహ్వానించవచ్చును.

(3) కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా, ట్రిబ్యునలు యొక్క సమావేశము జరుగు సాధారణ ప్రదేశము లేక ప్రదేశములను మరియు అట్టి ప్రతి సమావేశపు ప్రదేశము క్రిందికి వచ్చు ప్రాదేశిక అధికారితా పరిధిని నిర్దిష్టపరచవలెను.

(4) కేంద్ర ప్రభుత్వము, ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్‌తో సంప్రదించిన మీదట ఈ క్రింది వాటితో సహా, ట్రిబ్యునలు యొక్క ఆచరణలు మరియు ప్రక్రియను సాధారణంగా క్రమబద్ధీకరణ చేయు నియమములను చేయవచ్చును.

(ఎ) ట్రిబ్యునలు సమక్షములో హాజరగుటకు హక్కుగల వ్యక్తుల కొరకైన నియమములు;

(బి) దరఖాస్తులు మరియు అపీళ్ళకు సంబంధించిన [ఉప-పరిచ్ఛేదము (3)లో నిర్దేశించబడిన అధికారితా పరిధిలోనికి వచ్చు దాని సమావేశపు సాధారణ ప్రదేశము కానట్టి సర్క్యూట్ ప్రక్రియలో ఆకర్ణించుటకైన ప్రదేశముతో సహా] దరఖాస్తులను, అపీళ్ళను మరియు ఇతర విషయములను ఆకర్ణించు ప్రక్రియకైన నియమములు;

(సి) ఏదేని తరగతి లేక తరగతుల దరఖాస్తులు మరియు అపీళ్ళకు సంబంధించి, దరఖాస్తులు మరియు అపీళ్ళను ఆకర్ణించు సభ్యుల కనిష్ఠ సంఖ్య:

అయితే, దరఖాస్తు లేక అపీలును ఆకర్ణించుటలో నిపుణులైన సభ్యుల సంఖ్య, అట్టి దరఖాస్తు లేక అపీలును ఆకర్ణించు న్యాయిక సభ్యుల సంఖ్యకు సమానముగా ఉండవలెను;

(డి) ఛైర్-పర్సన్ చే ఒక సమావేశపు ప్రదేశము నుండి (సమావేశపు సాధారణ ప్రదేశముతో సహా) వేరొక సమావేశపు ప్రదేశమునకు కేసుల బదిలీకి సంబంధించిన నియమములు.

ఛైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుని నియామకమునకైన అర్హతలు.

5.(1) ఒక వ్యక్తి, ఆయన భారత సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిగా లేక ఉన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్ననే లేక ఉండిననే తప్ప, ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సను లేక న్యాయిక సభ్యునిగా నియమింపబడుటకు అర్హుడు కాదు:

అయితే, ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిగా ఉన్న లేక ఉండిన వ్యక్తి కూడ న్యాయిక సభ్యునిగా నియమించబడుటకు అర్హత కలిగియుండును.

(2) ఒక వ్యక్తి నిపుణుడైన సభ్యునిగా నియమింపబడుటకు,-

(ఎ) డాక్టరేటు డిగ్రీతో మాస్టర్ ఆఫ్ సైన్సులో (భౌతిక విజ్ఞాన శాస్త్రము లేక జీవ విజ్ఞాన శాస్త్రములలో) డిగ్రీతోపాటుగా లేక మాస్టర్స్ ఆఫ్ ఇంజనీరింగు లేక మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ డిగ్రీ కలిగియుండి, జాతీయ స్థాయి ప్రసిద్ధి చెందిన సంస్థలో పర్యావరణ మరియు అటవీ రంగములో ఐదు సంవత్సరముల వ్యావహారిక అనుభవముతోసహా (కాలుష్య నియంత్రణ, అపాయకరమైన పదార్థముల నిర్వహణ, పర్యావరణ ప్రభావ నిర్ధారణ, శీతోష్ణస్థితి మార్పుల నిర్వహణ జీవవైవిధ్య నిర్వహణ మరియు అటవీ సంరక్షణతో సహా) సంబంధిత రంగములో పదిహేను సంవత్సరముల అనుభవము; లేదా

(బి) కేంద్ర లేక రాజ్య ప్రభుత్వము లేక ప్రసిద్ధి చెందిన జాతీయ లేక రాజ్య స్థాయి సంస్థలో పర్యావరణ విషయముల నిర్వహణకు సంబంధించి వ్యవహరించుటలో ఐదు సంవత్సరముల అనుభవంతో సహా, పదిహేను సంవత్సరముల పరిపాలనానుభవము,

ఉన్ననే తప్ప అర్హుడు కాడు.

(3) ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుడు అట్టి తమ పదవీ కాలావధిలో ఏదేని ఇతర పదవిని కలిగియుండరాదు.

(4) ఈ చట్టము క్రింద ఛైర్-పర్సన్ మరియు ఇతర న్యాయిక మరియు నిపుణులైన సభ్యులు తమ పదవిని విరమించిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలావధి వరకు ట్రిబ్యునలు సమక్షములోని ప్రొసీడింగులో కక్షిదారుగా ఉన్న ఎవరేని వ్యక్తికి నిర్వహణ లేక పరిపాలనతో సంబంధమున్న సంస్థలో ఏదేని ఉపాధిని అంగీకరించరాదు:

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, కేంద్ర ప్రభుత్వము, లేక రాజ్య ప్రభుత్వము లేక స్థానిక ప్రాధికారము, లేక ఏదేని కేంద్ర, రాజ్య లేక ప్రొవిన్షియల్ చట్టము లేక దానిక్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని కార్పొరేషను లేక కంపెనీల చట్టము, 1956, యొక్క 617వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడిన ప్రభుత్వ కంపెనీలోని ఏదేని ఉపాధికి వర్తించదు.

1956లోని 1వది.

ఛైర్-పర్సన్, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుని నియామకము.

6.(1) 5వ పరిచ్ఛేదపు నిబంధనలకు అధ్యధీనమై, ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్, న్యాయిక సభ్యులు మరియు నిపుణులైన సభ్యులు కేంద్ర ప్రభుత్వముచే నియమించబడవలెను.

(2) భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించిన మీదట కేంద్ర ప్రభుత్వముచే ఛైర్-పర్సన్ నియమించబడవలెను.

(3) ట్రిబ్యునలు న్యాయిక సభ్యులు మరియు నిపుణులైన సభ్యులు, ఎంపిక కమిటీ సిఫారసులపై మరియు విహితపరచబడునట్టి రీతిలో నియమించబడవలెను.

చైర్-పర్సన్, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైనసభ్యుని పదవీ కాలావధి మరియు ఇతర సేవా షరతులు.

7. ట్రిబ్యునలు చైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుడు వారి పదవిని చేపట్టిన తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధిపాటు పదవియందుండ వలెను, అయితే పునర్నియామకమునకు అర్హులు కారు:

అయితే, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిగా ఉన్న లేక ఉండిన వ్యక్తి ట్రిబ్యునలు యొక్క చైర్-పర్సను లేక న్యాయిక సభ్యునిగా నియమించబడినపుడు, ఆయనకు డెబ్బది సంవత్సరముల వయస్సు వచ్చిన తరువాత పదవియందుండరాదు:

అయితే ఇంకనూ, ఉన్నత న్యాయస్థానపు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న లేక ఉండిన వ్యక్తి ట్రిబ్యునలు యొక్క చైర్-పర్సను లేక న్యాయిక సభ్యునిగా నియమించబడిన పుడు, ఆయనకు అరువది ఏడు సంవత్సరముల వయస్సు వచ్చిన తరువాత పదవియందుండరాదు:

అంతేకాకుండా, ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిగా ఉన్న లేక ఉండిన వ్యక్తి ట్రిబ్యునలు యొక్క న్యాయిక సభ్యునిగా నియమించబడినపుడు, ఆయనకు అరువది ఏడు సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత పదవియందుండరాదు:

అంతేకాకుండా ఇంకనూ అరువది ఐదు సంవత్సరములు వచ్చిన తరువాత నిపుణుడైన సభ్యుడు పదవి యందుండరాదు.

రాజీనామా.

8. ట్రిబ్యునలు యొక్క చైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుడు కేంద్ర ప్రభుత్వమునకు నోటీసు ద్వారా తమ వ్రాతమూలకమైన స్వదస్తూరీతో నివేదించుకొనుచూ తమ పదవికి రాజీనామా చేయవచ్చును.

జీతములు, భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు.

9. ట్రిబ్యునలు యొక్క చైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యునికి చెల్లించవలసిన జీతములు, భత్యములు మరియు ఇతర సేవా నిబంధనలు, షరతులు (పింఛను, గ్రాట్యుటీ మరియు ఇతర పదవీ విరమణ ఉపలబ్ధులతో సహా) విహితపరచబడునట్లుండవలెను:

అయితే, చైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుని జీతము, భత్యములైననూ, ఇతర సేవా నిబంధనలు మరియు షరతులైనను వారి నియామకము తరువాత వారికి అననుకూలముగా మార్పుచేయబడరాదు.

చైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యుని తొలగింపు మరియు తాత్కాలిక తొలగింపు.

10.(1) కేంద్ర ప్రభుత్వము, భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించిన మీదట, ఈ క్రింది వాటిలో వేటిపైనైననూ, ట్రిబ్యునలు చైర్-పర్సనును లేక న్యాయిక సభ్యుడిని పదవి నుండి తొలగించవచ్చును, -

(ఎ) దివాళాదారునిగా న్యాయనిర్ణయం చేయబడినపుడు; లేదా

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నీతిబాహ్యతతో ప్రమేయమున్న అపరాధమునకు దోషస్థాపితుడైనపుడు; లేదా

(సి) శారీరకముగా లేక మానసికముగా అశక్తుడైనపుడు; లేదా

(డి) అతని కృత్యములకు భంగకరముగా పరిగణించగల రీతిలో ఆర్థిక లేదా ఇతర హితములను పొందినపుడు; లేదా

(ఇ) అతనిని పదవిలో కొనసాగించుట వలన ప్రజాహితమునకు భంగకరమగు నంతగా తన పదవిని దుర్వినియోగపరచినపుడు.

(2) ఛైర్-పర్సన్ లేక న్యాయిక సభ్యునికి అతనిపై ఉన్నట్టి ఆరోపణలను తెలియజేసి, ఆ ఆరోపణలకు సంబంధించి ఆకర్ణించుకొనుటకు అతనికి తగిన అవకాశము నిచ్చిన మీదట, సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిచే విచారణ చేయబడిన తరువాత కేంద్ర ప్రభుత్వముచే ఉత్తర్వు చేయబడిననే తప్ప, ఛైర్-పర్సన్ లేక న్యాయిక సభ్యుడిని అతని పదవి నుండి తొలగించరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశునికి విచారణను జరుపుటకు నిర్దేశింపబడిన ఛైర్-పర్సన్ లేక న్యాయిక సభ్యునికి సంబంధించి, అట్టి నిర్దేశముపై సర్వోన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిచే జరుపబడిన విచారణ యొక్క నివేదిక అందిన మీదట కేంద్ర ప్రభుత్వము ఉత్తర్వు జారీచేయునంత వరకు, కేంద్ర ప్రభుత్వము వారిని పదవి నుండి తాత్కాలికముగా తొలగించవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (2)లో నిర్దేశించిన విచారణకైన ప్రక్రియను కేంద్ర ప్రభుత్వము నియమముల ద్వారా క్రమబద్ధము చేయవచ్చును.

(5) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచబడిన కారణములపై మరియు కేంద్ర ప్రభుత్వముచే అధిసూచించబడు ప్రక్రియననుసరించి కేంద్ర ప్రభుత్వము యొక్క ఉత్తర్వుపై నిపుణుడైన సభ్యుడు పదవి నుండి తొలగించబడును:

అయితే, ఈ విషయములో ఆకర్ణింపబడుటకు అతనికి అవకాశమీయబడిననే తప్ప, నిపుణుడైన సభ్యుడు తొలగించబడరాదు.

కొన్ని పరిస్థితులలో ట్రిబ్యునలు ఛైర్-పర్సనుగా వ్యవహరించుట లేక అతని కృత్యములను నిర్వర్తించుట.

11. మరణము, రాజీనామా కారణముగా లేక ఇతర విధముగా ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్ పదవికి ఏదేని ఖాళీ ఏర్పడినపుడు, కేంద్ర ప్రభుత్వము ఈ విషయములో అధిసూచన ద్వారా ప్రాధికారమొసగబడినట్టి ట్రిబ్యునలు యొక్క న్యాయిక సభ్యుడు, ఈ చట్టపు నిబంధనలననుసరించి క్రొత్త ఛైర్-పర్సన్ నియమింపబడునంత వరకు ఛైర్-పర్సన్‌గా వ్యవహరించ వలెను.

ట్రిబ్యునలు సిబ్బంది.

12.(1) కేంద్ర ప్రభుత్వము, ట్రిబ్యునలు తన కృత్యములను నిర్వర్తించుటలో సహాయపడుటకు అవసరమైన అధికారులు మరియు ఇతర ఉద్యోగుల స్వభావమును మరియు శ్రేణులను నిర్ధారించవలెను.

(2) ట్రిబ్యునలు యొక్క అధికారుల మరియు ఇతర ఉద్యోగుల భర్తీ విహితపరచ బడిన రీతిలో ఛైర్-పర్సన్‌చే చేయబడవలెను.

(3) ట్రిబ్యునలు యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగులు ఛైర్-పర్సన్ యొక్క సాధారణ అధీక్షణ క్రింద తమ కృత్యములను నిర్వర్తించవలెను.

(4) ట్రిబ్యునలు యొక్క అధికారులు మరియు ఉద్యోగుల జీతము మరియు భత్యములు మరియు సేవా షరతులు విహితపరచబడినట్టివిగా ఉండవలెను.

ఛైర్-పర్సన్ యొక్క ఆర్థిక మరియు పరిపాలనాపరమైన అధికారములు.

13. ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సను, కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన నియమముల క్రింద తన యందు నిహితపరచబడునట్టి ఆర్థిక మరియు పరిపాలనాధికారము లను వినియోగించవలెను:

అయితే, సభ్యుడు లేక అట్టి అధికారి, అట్లు ప్రత్యాయోజనము చేయబడిన అధికారము లను వినియోగించుటలో ఛైర్-పర్సను యొక్క ఆదేశము, నియంత్రణ మరియు పర్యవేక్షణ క్రింద వ్యవహరించవలెనను షరతుకు అధ్యధీనమై, ఛైర్-పర్సను తన ఆర్థిక మరియు పాలనా ధికారములను తాను సబబని భావించునట్టి ట్రిబ్యునలు యొక్క ఎవరేని న్యాయిక సభ్యుడు లేక నిపుణుడైన సభ్యుడు లేక అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

## అధ్యాయము - III

## ట్రిబ్యునలు అధికారితా పరిధి, అధికారములు మరియు ప్రొసీడింగులు.

ట్రిబ్యునళ్లు వివాదములను పరిష్కరించుట.

14.(1) (పర్యావరణమునకు సంబంధించిన ఏదేని శాసనిక హక్కును అమలుపరచుటతో సహా) పర్యావరణమునకు సంబంధించిన ప్రాముఖ్యముగల ప్రశ్న మరియు అనుసూచి-Iలో నిర్దిష్టపరచిన శాసనములను అమలు చేయుటలో ఉత్పన్నమగునట్టి ప్రశ్నతో ప్రమేయమున్న సివిలు కేసులన్నింటిపై ట్రిబ్యునలు అధికారితా పరిధిని కలిగియుండవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ప్రశ్నల నుండి ఉత్పన్నమయ్యే వివాదములను ట్రిబ్యునలు ఆకర్ణించవలెను మరియు అట్టి వివాదములను పరిష్కరించి వాటిపై ఉత్తర్వును పాస్ చేయవలెను.

(3) వివాదమునకైన మొదటి దావా కారణము ఉత్పన్నమైనట్టి తేదీ నుండి ఆరు మాసముల కాలావధి లోపుగా చేయబడిననే తప్ప, ఈ పరిచ్ఛేదము క్రింద వివాదపు న్యాయ నిర్ణయ దరఖాస్తు ట్రిబ్యునలుచే స్వీకరించబడరాదు:

అయితే, సదరు కాలవధి లోపుగా దరఖాస్తు దాఖలు చేయుట నుండి దరఖాస్తుదారు నివారింపబడినాడనుటకు తగిన కారణమున్నదని ట్రిబ్యునలు సంతృప్తి చెందిన యెడల, అరువది దినములకు మించని తదుపరి కాలావధి లోపుగా దరఖాస్తును దాఖలు చేయుటకు అతనిని అనుమతించవచ్చును.

సహాయం, నష్టపరిహారం మరియు పునఃస్థాపన.

15.(1) ట్రిబ్యునలు ఉత్తర్వు ద్వారా,-

(ఎ) (ఏదేని అపాయకరమైన పదార్థముతో పనిచేయునపుడు జరిగే ప్రమాదము తోసహా) అనుసూచి-1లో నిర్దిష్టపరచిన శాసనముల క్రింద ఉత్పన్నమయ్యే కాలుష్య మరియు ఇతర పర్యావరణ నష్టబాధితులకు సహాయము మరియు నష్టపరిహారము;

(బి) నష్టం వాటిల్లిన ఆస్తి పునఃస్థాపన కొరకు;

(సి) అట్టి ప్రాంతము లేక ప్రాంతములకు పర్యావరణ పునఃస్థాపన

కొరకు ట్రిబ్యునలు తాను సబబని భావించునట్టి దానిని నిబంధించవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండములు (ఎ), (బి) మరియు (సి)లలో నిర్దేశింపబడిన సహాయము, నష్టపరిహారము మరియు ఆస్తి, పర్యావరణ పునఃస్థాపనలు, సార్వజనిక దాయిత్వ బీమా చట్టము, 1991 క్రింద చెల్లించిన లేక చెల్లించదగు సహాయము నకు అదనముగా ఉండవలెను.

1991లో 6వది.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని నష్టపరిహారము లేక సహాయము లేక ఆస్తి లేక పర్యావరణ పునఃస్థాపన మంజూరీకైన దరఖాస్తు, నష్టపరిహారము లేక సహాయముకైన మొదటి కారణము ఉత్పన్నమైనట్టి తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధి లోపుగా చేయబడిననే తప్ప, దానిని ట్రిబ్యునలుచే స్వీకరించబడరాదు:

అయితే, సదరు కాలావధి లోపుగా దరఖాస్తును దాఖలు చేయుట నుండి దరఖాస్తు దారు నివారింపబడినాడనుటకు తగిన కారణమున్నదని ట్రిబ్యునలు సంతృప్తి చెందిన యెడల, అరువది దినములకు మించనట్టి తదుపరి కాలావధి లోపుగా దరఖాస్తును దాఖలు చేయుటకు అతనిని అనుమతించవచ్చును.

(4) ప్రజారోగ్యము, ఆస్తి మరియు పర్యావరణమునకు జరిగిన నష్టమును దృష్టిలో ఉంచుకొని ట్రిబ్యునలు, తాను సబబని భావించునట్లుగా క్లెయిముదారులకు నష్టపరిహారము లేక సహాయము మరియు నష్టపోయిన ఆస్తికి లేక పర్యావరణమునకు పునఃస్థాపనను కల్పించుటకు అనుసూచి-IIలో నిర్దిష్టపరచిన వేర్వేరు పద్దుల క్రింద చెల్లించదగు నష్ట పరిహారము లేక సహాయమును విభజించవచ్చును.

(5) ఈ చట్టము క్రింద నష్టపరిహారము లేక సహాయమును కోరు ప్రతి క్లెయిము దారు తాను దాఖలు చేసిన దరఖాస్తు గురించి లేక సందర్భానుసారముగా ఏదేని ఇతర న్యాయస్థానము లేక ప్రాధికారి నుండి తీసుకొన్న నష్టపరిహారము లేక సహాయమును గురించి ట్రిబ్యునలుకు తెలియజేయవలెను.

ట్రిబ్యునలు అప్పిలేటు అధికారితా పరిధిని కలిగియుండుట.

16. ఈ క్రింది వాటిపై వ్యధితుడైన ఎవరేని వ్యక్తి,-

1974లోని 6వది.
(ఎ) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974 యొక్క 28వ పరిచ్ఛేదము క్రింద ప్రాధికారిచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయము;

1974లోని 6వది.
(బి) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974 యొక్క 29వ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వముచే చేయబడిన ఉత్తర్వు;

1974లోని 6వది.
(సి) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974 యొక్క 33-ఏ వ పరిచ్ఛేదము క్రింద బోర్డుచే జారీచేయబడిన ఆదేశములు;

1977లోని 36వది.
(డి) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) సెస్సు చట్టము, 1977 యొక్క 13వ పరిచ్ఛేదము క్రింద అప్పిలేటు ప్రాధికార సంస్థచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయము;

1980లోని 69వది.
(ఇ) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, అటవీ (సంరక్షణ) చట్టము, 1980 యొక్క 2వ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వము లేక ఇతర ప్రాధికార సంస్థచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయము;

1981లోని 14వది.
(ఎఫ్) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981 యొక్క 31వ పరిచ్ఛేదము క్రింద అప్పిలేటు ప్రాధికార సంస్థచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయము;

1986లోని 29వది.
(జి) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986 యొక్క 5వ పరిచ్ఛేదము క్రింద జారీ చేయబడిన ఏదేని ఆదేశము;

(హెచ్) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, ఏవేని పరిశ్రమలు, నిర్వహణలు లేక ప్రక్రియలు లేదా పరిశ్రమల

1986లోని 29వది. తరగతి ఉన్న ప్రాంతంలో పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986 క్రింద కొన్ని సంరక్షణలకు అథ్యధీనమై నిర్వహణలు లేక ప్రక్రియలు నిర్వహించకుండా ఉండుటకు లేదా నిర్వహించుటకు పర్యావరణపరమైన అనుమతిని మంజూరు చేయుటకు చేయబడిన ఉత్తర్వు;

(ఐ) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986 క్రింద ఏదేని కార్యకలాపము లేదా నిర్వహణ లేదా ప్రక్రియను నిర్వర్తించుటకై పర్యావరణపరమైన అనుమతి మంజూరీను తిరస్కరించుటకు చేయబడిన ఉత్తర్వు; 1986లోని 29వది.

(జె) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక తరువాత, జీవ వైవిధ్య చట్టము, 2002లోని నిబంధనల క్రింద జాతీయ జీవ వైవిధ్య ప్రాధికార సంస్థచే లేదా రాజ్య జీవ వైవిధ్య బోర్డుచే ప్రయోజనము పంచుకొనుటకైన ఏదేని నిర్ధారణ లేక చేయబడిన ఉత్తరువు, 2003లోని 18వది.

ఆ ఉత్తర్వు లేక నిర్ణయము లేక ఆదేశము లేక నిర్ధారణను తనకు సందేశము పంపిన తేదీ నుండి ముప్పది దినముల కాలావధి లోపుగా ట్రిబ్యునలులో అపీలు వేయవచ్చును:

అయితే, సదరు కాలావధి లోపుగా అపీలుదారు అపీలు దాఖలు చేయుట నుండి నివారించబడినాడనుటకు తగిన కారణమున్నదని ట్రిబ్యునలు సంతృప్తి చెందినయెడల, అరువది దినములకు మించని తదుపరి కాలావధి లోపుగా అపీలు వేయుటకు అతనిని అనుమతించ వచ్చును.

కొన్ని విషయములలో సహాయము లేక నష్ట పరిహారము చెల్లించు బాధ్యత.

17.(1) అనుసూచి-Iలో నిర్దిష్టపరచిన ఏదేని చట్టము క్రింద ఒక ప్రమాదము లేక కార్యకలాపం లేక నిర్వహణ లేక ప్రక్రియ యొక్క ప్రతికూల ప్రభావం ఫలితంగా ఎవరేని వ్యక్తి (కార్మికుడు కానట్టి ఇతర వ్యక్తి) మరణించిన లేక గాయపడిన లేక ఏదేని ఆస్తికి లేక పర్యావరణమునకు నష్టము వాటిల్లినపుడు, దానికి బాధ్యుడైన వ్యక్తి, అట్టి మరణము, గాయపడుట, లేక నష్టమునకు, అనుసూచి-IIలో నిర్దిష్టపరచిన అన్నీ లేక వాటిలో ఏవేని పద్దుల క్రింద, ట్రిబ్యునలుచే నిర్ధారించబడు విధంగా సహాయము లేక నష్టపరిహారమును చెల్లించుటకు బాధ్యుడైయుండును.

(2) అనుసూచి-Iలో నిర్దిష్టపరచిన ఏదేని చట్టము క్రింద ఒక ప్రమాదము లేక కార్యకలాపం లేక నిర్వహణ లేక ప్రక్రియ యొక్క ప్రతికూల ప్రభావము వలన మరణము, గాయపడుట లేక నష్టము జరిగినట్లయితే, ఏదేని ఒకే కార్యకలాపం లేక నిర్వహణ లేక ప్రక్రియకు ఆపాదించబడజాలదు. అయితే, అది అట్టి అనేకమైన కార్యకలాపాలు, నిర్వహణలు మరియు ప్రక్రియలతో లేక వాటి ప్రభావముతో కూడియున్నదైనపుడు, ట్రిబ్యునలు అట్టి కార్యకలాపాలు, నిర్వహణలకు మరియు ప్రక్రియలకు సహాయము లేక నష్టపరిహారములకైన చెల్లింపు బాధ్యతను బాధ్యులైన వారి మధ్య న్యాయోచిత ప్రాతిపదికపై పంచవలెను.

(3) ట్రిబ్యునలు ప్రమాదము విషయములో, తప్పిదము లేదను సూత్రమును వర్తింపజేయవలెను.

ట్రిబ్యునలుకు దరఖాస్తు లేక అపీలు చేయుట.

18.(1) 14వ మరియు 15వ పరిచ్ఛేదముల క్రింద ట్రిబ్యునలుకు చేయు ప్రతి దరఖాస్తు మరియు 16వ పరిచ్ఛేదము క్రింద చేయు అపీలు, విహితపరచబడునట్టి ప్రరూపములోను, అట్టి వివరములు, అట్టి దస్తావేజులు మరియు అట్టి ఫీజుతో కూడియుండ వలెను.

(2) 16వ పరిచ్ఛేదములోనున్న నిబంధనలకు భంగము కలుగకుండా ఈ క్రింది వారిచే సహాయము లేక నష్టపరిహారము లేక వివాదపరిష్కారమును మంజూరు చేయుటకు ట్రిబ్యునలుకు దరఖాస్తును చేయవచ్చును,-

(ఎ) గాయపడిన వ్యక్తి; లేక

(బి) నష్టము జరిగిన ఆస్తి యొక్క యజమాని; లేదా

(సి) పర్యావరణపరమైన నష్టము కారణముగా మరణము సంభవించినపుడు, మరణించిన వ్యక్తి యొక్క అందరు లేక ఎవరేని శాసనిక ప్రతినిధులు; లేదా

(డి) అట్టి ఆస్తి యొక్క యజమాని లేక అట్టి వ్యక్తిచే ప్రాధికారమొసగబడిన ఎవరేని ఏజెంటు లేక సందర్భానుసారముగా మృతుని యొక్క అందరు లేక ఎవరేని శాసనిక ప్రతినిధులు; లేదా

(ఇ) ఏదేని ప్రాతినిధ్య నికాయము లేక వ్యవస్థతో సహా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి; లేదా

1986లోని 29వది.

(ఎఫ్) కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వము లేక సంఘ రాజ్య క్షేత్ర పరిపాలన లేక కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేక రాజ్య కాలుష్య నియంత్రణ బోర్డు లేక కాలుష్య నియంత్రణ కమిటీ లేక స్థానిక ప్రాధికార సంస్థ లేక పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986 లేక తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనము క్రింద ఏర్పాటయిన లేక స్థాపించ బడిన పర్యావరణ ప్రాధికార సంస్థ:

అయితే, మృతుని యొక్క శాసనిక ప్రతినిధులందరు నష్ట పరిహారము లేక సహాయము లేక వివాద పరిష్కారమునకైనట్టి ఏదేని అట్టి దరఖాస్తులో చేరనపుడు, మృతుని శాసనిక ప్రతినిధులందరి తరఫున లేదా వారి ప్రయోజనము కొరకు దరఖాస్తును చేయవలెను. మరియు అట్లు చేరని శాసనిక ప్రతినిధులందరిని దరఖాస్తునందు ప్రతివాదులుగా చేర్చవలెను:

అంతేకాకుండా 16వ పరిచ్ఛేదము క్రింద అట్టి ఒక వ్యక్తి, యజమాని, శాసనిక ప్రతినిధి, ఏజెంటు, ప్రాతినిధ్య నికాయము లేక వ్యవస్థ అపీలుకు వెళ్లి ఉండినట్లైతే, అట్టి వ్యక్తి, యజమాని, శాసనిక ప్రతినిధి, ఏజెంటు, ప్రాతినిధ్య నికాయము లేక వ్యవస్థ సహాయము లేక నష్టపరిహారము లేక వివాద పరిష్కారపు మంజూరునకైన దరఖాస్తు చేయుటకు అర్హులు కారు.

(3) ఈ చట్టము క్రింద ట్రిబ్యునలు సమక్షంలో దాఖలు చేసిన దరఖాస్తును లేదా సందర్భానుసారంగా, అపీలును సాధ్యమయినంత త్వరితగతిన విచారణ జరుపవలెను, దరఖాస్తును లేదా సందర్భానుసారముగా అపీలును, పరిష్కరించుటకైన విచారణ చేయుటకు సంబంధిత కక్షిదారులకు అవకాశం ఇచ్చిన తరువాత దరఖాస్తును లేదా సందర్భానుసారముగా అపీలును దాఖలు చేసిన తేదీ నుండి అంతిమంగా ఆరుమాసముల లోపల పరిష్కరించుటకు ప్రయత్నించవలెను.

ట్రిబ్యునలు ప్రక్రియ మరియు అధికారములు. 1908లోని 5వది

19.(1) సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ప్రక్రియకు ట్రిబ్యునలు బద్ధమైయుండ నవసరం లేదు అయితే, సహజసిద్ధ న్యాయ సూత్రములచే మార్గదర్శకత్వం వహించబడ వలెను.

(2) ఈ చట్టము యొక్క నిబంధనలకు అధ్యధీనమై ట్రిబ్యునలు తన సొంత ప్రక్రియను క్రమబద్ధంచేసుకొనుటకు అధికారమును కలిగియుండును.

1872లోని 1వది

(3) భారత సాక్ష్య చట్టము, 1872 లోనున్న సాక్ష్య నియమములకు కూడా ట్రిబ్యునలు బద్ధమైయుండదు.

1908లోని 5వది

(4) ట్రిబ్యునలు ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించు ప్రయోజనము కొరకు, ఈ క్రింది విషయములకు సంబంధించి దావాను విచారించుటలో సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానముల యందు నిహితమైయున్నట్టి అధికారములను ట్రిబ్యునలు కలిగియుండును, అవేవనగా:-

(ఎ) ఎవరేని వ్యక్తిని సమను చేసి మరియు హాజరుపరచుట మరియు ప్రమాణముపై అతనిని పరీక్షించుట;

(బి) దస్తావేజులను వెల్లడి చేయుట మరియు దాఖలు చేయవలసినదిగా కోరుట;

(సి) అఫిడవిట్ పత్రములపై సాక్ష్యమును తీసుకొనుట;

1872లోని 1వది.

(డి) భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క 123 మరియు 124వ పరిచ్ఛేదము లోని నిబంధనలకు అధ్యధీనమై, ఏదేని కార్యాలయము నుండి ఏదేని పబ్లిక్ రికార్డు లేక దస్తావేజు లేక అట్టి రికార్డు లేక దస్తావేజు యొక్క ప్రతిని అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను మరియు దస్తావేజులను పరిశీలించుటకు కమీషనులను జారీచేయుట;

(ఎఫ్) తన నిర్ణయములను పునర్విలోకనము చేయుట;

(జి) హాజరుకానందుకు దరఖాస్తును కొట్టివేయుట లేక ఏకపక్షీయంగా నిర్ణయించుట;

(హెచ్) హాజరుకానందుకు లేక ఏక పక్షీయంగా ఉత్తరువు చేసినందుకు సంబంధించిన ఏదేని దరఖాస్తు యొక్క ఏదేని కొట్టివేత ఉత్తరువును రద్దు చేయుట;

(ఐ) ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని దరఖాస్తు లేక దాఖలు చేయబడిన అపీలుపై సంబంధిత పక్షకారులకు ఆకర్ణింపబడుటకు అవకాశమును కల్పించిన తరువాత (వ్యాదేశము లేక నిలుపుదల మంజూరీతోసహా) మధ్యకాలీన ఉత్తర్వును జారీచేయుట;

(జె) అనుసూచి-Iలో నిర్ధిష్టపరచిన ఏదేని అనుశాసనమును అతిక్రమించుట లేక అతిక్రమణ చేయబూనుట నుండి ఎవరేని వ్యక్తిని విరమింపచేయుటకు మరియు ఆపుటకైన ఉత్తర్వును జారీచేయుట;

(కె) విహితపరచబడు ఏదేని ఇతర విషయము.

1860లోని 45వది

1974లోని 2వది

(5) భారత శిక్షా స్మృతి యొక్క 196వ పరిచ్ఛేదపు ప్రయోజనము కొరకు 193, 219 మరియు 228వ పరిచ్ఛేదముల యొక్క అర్ధ పరిధిలో ట్రిబ్యునలు సమక్షములోని ప్రొసీడింగులన్నియు న్యాయిక ప్రొసీడింగులుగా భావించబడవలెను మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క అధ్యాయము-XXVIలోని 195వ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు ట్రిబ్యునలును, సివిలు న్యాయస్థానముగా భావించబడవలెను.

ట్రిబ్యునలు కొన్ని సూత్రములను వర్తింపజేయుట.

20. ట్రిబ్యునలు, ఏదేని ఉత్తర్వు లేక నిర్ణయము లేక అధినిర్ణయమును జారీ చేయునపుడు ఉండగల అభివృద్ధిని ధృఢపరచు సూత్రములను, ముందు జాగ్రత్త సూత్రమును మరియు కాలుష్యకారక చెల్లింపు (పొల్యూటర్ పేస్) సూత్రమును వర్తింపజేయవలెను.

అత్యధికులచే నిర్ణయము తీసుకొనబడుట.

21. ట్రిబ్యునలు యొక్క అత్యధికులైన సభ్యులచే తీసుకొనబడిన నిర్ణయము బద్ధమై ఉండును:

అయితే, ఒక దరఖాస్తు లేక అపీలును ఆకర్ణించిన సభ్యుల మధ్య అభిప్రాయములో భేదమున్నపుడు, మరియు అభిప్రాయము సమానముగా విభజించబడినపుడు ఛైర్-పర్సను (ఆయన అట్టి దరఖాస్తు లేక అపీలును అంతకు ముందు ఆకర్ణించని యెడల) అట్టి దరఖాస్తు లేక అపీలును విచారించవలెను మరియు నిర్ణయించవలెను:

అయితే ఇంకనూ, ట్రిబ్యునలు యొక్క ఇతర సభ్యులతో పాటుగా ఛైర్-పర్సను అట్టి దరఖాస్తు లేక అపీలును స్వయంగా ఆకర్ణించినపుడు, మరియు అట్టి కేసులలో సభ్యుల మధ్య అభిప్రాయములో భేదమున్నపుడు మరియు అభిప్రాయ విభజన సమానముగా ఉన్నపుడు, ఆయన అట్టి దరఖాస్తు లేక అపీలును ఆకర్ణించి నిర్ణయించుటకు ట్రిబ్యునలు యొక్క ఇతర సభ్యులకు నిర్దేశించవలెను.

సర్వోన్నత న్యాయ స్థానమునకు అపీలు. 1908లోని 5వది.

22. ట్రిబ్యునలు యొక్క ఏదేని అధినిర్ణయము, నిర్ణయము లేక ఉత్తర్వు ద్వారా వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 100వ పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచబడిన ఏదేని ఒకటి లేక అంతకెక్కువ కారణములపై, ట్రిబ్యునలు యొక్క అధినిర్ణయము, నిర్ణయము లేక ఉత్తర్వు తనకు తెలియపరచబడిన తేదీ నుండి తొంబది దినముల లోపుగా సర్వోన్నత న్యాయస్థానములో అపీలు దాఖలు చేయవచ్చును:

అయితే, అపీలు వేయుట నుండి అపీలుదారుడు నివారించబడినాడనుటకు తగిన కారణమున్నదని సర్వోన్నత న్యాయస్థానము సంతృప్తి చెందినట్లయితే తొంబది దినముల కాలావధి ముగిసిన మీదట ఏదేని అపీలును స్వీకరించవచ్చును.

ఖర్చు.

23.(1) ఈ చట్టము క్రింద దరఖాస్తు లేక అపీలును పరిష్కరించుటలోఅయిన ఖర్చులకు, ట్రిబ్యునలు తాను అవసరమని భావించునట్టి ఉత్తర్వును ఇచ్చుటకు అధికారము కలిగిఉండును.

(2) క్లెయిము నిర్వహించదగినది కానిదని, లేక తప్పుడుదని లేక వేసరించుటకైన దని, అట్టి క్లెయిమును పూర్తిగా లేక భాగతః నిరాకరించబడినదని వెల్లడి అయినపుడు ట్రిబ్యునలు అట్టి క్లెయిము తప్పుడుదని, లేక వేసరించుటకైనదని కారణములు వ్రాసి యుంచిన మీదట, ఏదేని మధ్యకాలీన వ్యాదేశము వలన నష్టపోయిన ప్రయోజనములతో సహా ఖర్చులను చెల్లించుటకు తాను సబబని భావించునట్టి అధినిర్ణయ ఉత్తర్వును చేయవచ్చును.

పర్యావరణ నష్టమునకై చెల్లింపదగు మొత్తము యొక్క డిపాజిటు.

1991లోని 6వది.

24.(1) పర్యావరణమునకు ఏదేని నష్టము జరిగినదను కారణముపై ట్రిబ్యునలుచే చేయబడిన ఏదేని అధినిర్ణయము లేక ఉత్తర్వు క్రింద నష్టపరిహారము లేక సహాయము రూపములో ఏదేని మొత్తము చెల్లింపునకు ఆదేశించినపుడు, ఆ మొత్తమును సార్వజనిక దాయిత్వ బీమా చట్టము, 1991 యొక్క 7ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద స్థాపించబడిన పర్యావరణ సహాయనిధికి జమచేయుటకు ఆ పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచిన ప్రాధికార సంస్థకు జమచేయవలెను.

(2) సార్వజనిక దాయిత్వ భీమా చట్టము, 1991లో ఏమి ఉన్నప్పటికినీ, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద పర్యావరణ సహాయనిధికి జమచేసిన నష్టపరిహారము లేక సహాయమును విహితపరచబడునట్టి వ్యక్తులు లేక ప్రాధికార సంస్థచే పర్యావరణనకు సంబంధించినట్టి ప్రయోజనములకు మరియు అట్టి రీతిలో ఉపయోగించవలెను.

ట్రిబ్యునలు అధినిర్ణయము లేక ఉత్తర్వు లేదా నిర్ణయము యొక్క అమలు.

25.(1) ఈ చట్టము క్రింద ట్రిబ్యునలు యొక్క అధినిర్ణయము లేక ఉత్తర్వు లేక నిర్ణయము ట్రిబ్యునలుచే సివిలు న్యాయ స్థానపు డిక్రీ వలె అమలుపరచదగియుండును మరియు ఈ ప్రయోజనము నిమిత్తము ట్రిబ్యునలు, సివిలు న్యాయస్థానపు అధికారముల న్నింటిని కలిగియుండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ట్రిబ్యునలు తనచే చేయబడిన ఏదేని ఉత్తర్వు లేక అధినిర్ణయమును స్థానిక అధికారితా పరిధిని కలిగియున్న సివిలు న్యాయ స్థానమునకు పంపవచ్చును మరియు అట్టి సివిలు న్యాయస్థానము ఆ న్యాయ స్థానముచే చేయబడిన డిక్రీ అయినట్లుగా ఆ ఉత్తర్వు లేక అధినిర్ణయమును అమలుపరచ వలెను.

(3) ఎవరేని వ్యక్తి మృతికి లేక హానికి లేక ఏదేని ఆస్తి మరియు పర్యావరణమునకు కలిగిన నష్టమునకు బాధ్యుడైన వ్యక్తిపై ట్రిబ్యునలుచే చేయబడిన అధినిర్ణయము లేక ఉత్తర్వు, ట్రిబ్యునలుచే ఆదేశింపబడిన మొత్తమును, అధినిర్ణయము లేక ఉత్తర్వులో నిర్దిష్టపరచబడినట్టి కాలావధి లోపుగా ఆ వ్యక్తి చెల్లించుట లేదా డిపాజిటు చేయుటలో విఫలమైనపుడు, ఈ చట్టము లేక తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద ఒక అపరాధమునకైన అభియోగమునకు ఫిర్యాదును దాఖలు చేయుటకు భంగము కలుగకుండు నట్లుగా ఆ వ్యక్తి నుండి అట్టి మొత్తమును భూమి శిస్తు బకాయి వలె లేక ప్రజా అధ్యర్థనపై వసూలు చేయవలెను.

## అధ్యాయము -IV

## శాస్తి.

ట్రిబ్యునలు యొక్క ఉత్తర్వులను పాటించుటలో విఫలమైనందుకు శాస్తి.

26.(1). ఈ చట్టము క్రింద ట్రిబ్యునలు యొక్క ఏదేని ఉత్తర్వు లేక అధినిర్ణయమును లేక నిర్ణయమును పాటించుటలో విఫలమైన వారెవరైనను, మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను లేక పది కోట్ల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను లేక రెండింటితోను, మరియు విఫలము లేక ఉల్లంఘన కొనసాగినచో అట్టి మొదటి విఫలము లేక ఉల్లంఘన తరువాత అట్టి విఫలము లేక ఉల్లంఘన కొనసాగుచున్న కాలములోని ప్రతి దినమునకు ఇరువది ఐదు వేల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను శిక్షింపబడదగియుండును:

అయితే, ఈ చట్టము క్రింద ఏదేని ఉత్తర్వు లేక అధినిర్ణయము లేక నిర్ణయమును పాటించుటలో ఒక కంపెనీ విఫలమైనచో, అట్టి కంపెనీ ఇరువది ఐదు కోట్ల రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను మరియు విఫలము లేక ఉల్లంఘన కొనసాగినచో, అట్టి మొదటి విఫలము లేక ఉల్లంఘన తరువాత, అట్టి విఫలము లేక ఉల్లంఘన కొనసాగుచున్న కాలములోని ప్రతి దినమునకు ఒక లక్ష రూపాయల వరకు విస్తరించగల జరిమానాతోను శిక్షింపబడదగి యుండును.

1974లోని 2వది.

(2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింద ప్రతి అపరాధము, సదరు స్మృతి యొక్క అర్థపు పరిధిలో సంజ్ఞేయము కానిదిగా భావించబడ వలెను.

కంపెనీలచే అపరాధములు.

27.(1) ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఒక కంపెనీ చేసియుండిన యెడల ఆ అపరాధము జరిగినపుడు, ఆ కంపెనీ వ్యాపార నిర్వహణకు నేరుగా భారమును వహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియై యుండిన ప్రతి వ్యక్తియు మరియు కంపెనీయు ఆ అపరాధము చేసినట్లు భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, ఈ చట్టము క్రింద నిబంధించబడిన ఏదేని శిక్ష విధించబడుదగినట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండా అపరాధము జరిగినదనిగాని, అట్టి అపరాధ నివారణకై తాను తగు జాగ్రత్తనంతయు తీసుకొన్నట్లుగాని రుజువుచేసినచో, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఏ శిక్షకును పాత్రునిగా చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికినీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఒక కంపెనీ చేసియుండి, ఆ అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి యొక్క సమ్మతితో లేక మౌనానుకూలతతో లేదా దానిపట్ల ఆపాదించదగిన ఏదేని నిర్లక్ష్యం వలన జరిగినదని రుజువైనపుడు, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి కూడ అట్టి అపరాధము చేసినట్లు భావించబడవలెను, తదనుసారముగ చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడగును.

<u>విశదీకరణ:-</u> ఈ పరిచ్ఛేదము నిమిత్తము,-

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము. ఈ పదపరిధిలో ఫర్మ్ లేక వైయక్తిక ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్మ్‌లో భాగస్వామి అని అర్థము.

ప్రభుత్వ శాఖచే అపరాధములు.

28.(1) ఈ చట్టము క్రింద ట్రిబ్యునలు యొక్క ఏదేని ఉత్తర్వు లేక అధినిర్ణయము లేక నిర్ణయమును పాటించుటలో ఏదేని ప్రభుత్వ శాఖ విఫలమైనపుడు శాఖాధిపతి ఈ చట్టము క్రింద అట్టి అపరాధము చేసినట్లుగా భావించబడవలెను మరియు తదనుసారముగా చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, తనకు తెలియకుండా అపరాధము జరిగినదనిగాని, అట్టి అపరాధ నివారణకై తాను తగిన జాగ్రత్తనంతయు తీసుకొన్నట్లుగాగాని శాఖాధిపతి రుజువు చేసినచో, ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు అతనిని ఏ శిక్షకును పాత్రుని చేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద అపరాధము ప్రభుత్వ శాఖచే చేయబడినపుడు మరియు అపరాధము శాఖాధిపతి కానట్టి ఎవరేని అధికారి యొక్క సమ్మతితో లేక మౌనానుకూలతతో ఎవరేని అధికారిపట్ల ఆపాదించదగిన ఏదేని నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువైన యెడల, ఆ అధికారి కూడా అట్టి అపరాధము చేసినట్లు భావించబడవలెను మరియు చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడగును.

## అధ్యాయము -V
## వివిధములు.

అధికారితా పరిధికి అడ్డంకి.

29.(1) ఈ చట్టము క్రింద ట్రిబ్యునలు స్థాపించబడిన తేదీ నుండి, ట్రిబ్యునలు తన అపిలేటు అధికారితా పరిధి క్రింద నిర్ధారించుటకు అధికారమీయబడిన ఏదేని విషయమునకు సంబంధించి, ఏ సివిలు న్యాయస్థానము ఏదేని అపీలును స్వీకరించుటకు అధికారితా పరిధిని కలిగియుండదు.

(2) ట్రిబ్యునలుచే న్యాయ నిర్ణయము చేయబడు వివాద పరిష్కారము లేక ఏదేని సహాయము లేక నష్టపరిహారము లేక ఆస్తికి జరిగిన నష్టము లేదా పర్యావరణమునకు జరిగిన నష్టము యొక్క పునఃస్థాపనకైన ఏదేని క్లెయిము మంజూరు కొరకు సంబంధించిన ఏదేని ప్రశ్నను స్వీకరించుటకు ఏ సివిలు న్యాయస్థానము అధికారితా పరిధిని కలిగి యుండదు మరియు అట్టి వివాద పరిష్కారము లేక ఏదేని సహాయము లేక నష్టపరిహారము లేక ఆస్తికి జరిగిన నష్టము లేక పర్యావరణమునకు జరిగిన నష్టము యొక్క పునఃస్థాపనకు సంబంధించి తీసుకున్న లేక తీసుకొనబోవు ఏదేని చర్య లేక ఏదేని మంజూరు కొరకు ట్రిబ్యునలు సమక్షమున ఉన్నట్టి ఏదేని క్లెయిముపై ఏదేని వ్యాదేశము సివిలు న్యాయ స్థానముచే మంజూరు చేయబడరాదు.

సంజ్ఞానము చేయదగిన అపరాధములు.

30.(1) ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమును ఈక్రింది వారిచే ఫిర్యాదు చేయబడి ననే తప్ప,-

(ఎ) కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని ప్రాధికార సంస్థ లేక ఆ ప్రభుత్వముచే ఈ విషయములో ప్రాధికారమొసగబడిన అధికారి; లేక

(బి) పైన పేర్కొనిన విధంగా ఆరోపిత అపరాధముపై కేంద్ర ప్రభుత్వము లేక ప్రాధికార సంస్థ లేక ప్రాధికారమొసగబడిన అధికారికి ఫిర్యాదు చేయదలచిన ఎవరేని వ్యక్తి, విహితపరచబడునట్టి రీతిలో అరువది దినములకు తక్కువ కానట్టి నోటీసు నిచ్చినపుడు,

ఏ న్యాయస్థానము సంజ్ఞానము చేయరాదు.

(2) ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమును మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు లేదా మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు కంటే తక్కువ హోదా కలిగిన న్యాయ స్థానము విచారణ చేయరాదు.

ట్రిబ్యునలు సభ్యులు మరియు సిబ్బంది పబ్లికు సేవకులుగా ఉండుట.
1860లోని 45వది.

31. ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సన్, న్యాయిక మరియు నిపుణులైన సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులు, భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు అర్థపరిధిలో పబ్లికు సేవకులుగా భావించబడవలెను.

సద్భావముతో తీసుకున్న చర్యకు రక్షణ.

32.(1) ఈ చట్టము లేక దానిక్రింద చేయబడిన ఏదేని నియమము లేక ఉత్తర్వును పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను, కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వము లేక ఏదేని శాసనాత్మక ప్రాధికార సంస్థ యొక్క ఉద్యోగులపై ఎట్టి దావా లేక శాసనిక చర్యలు ఉండవు.

(2) ఈ చట్టము లేక దానిక్రింద చేయబడిన నియమము లేక ఉత్తర్వును పురస్కరించుకొని సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను, ట్రిబ్యునలు ఛైర్-పర్సను లేక న్యాయిక సభ్యుడు లేక నిపుణుడైన సభ్యుడు లేదా ఛైర్-పర్సను లేక న్యాయిక సభ్యుడు లేక నిపుణుడైన సభ్యునిచే ప్రాధికారమొసగబడిన ఎవరేని ఇతర వ్యక్తిపై ఎట్టిదావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్యలు ఉండవు.

చట్టము అధిగమించు ప్రభావం కలిగి ఉండుట..

33. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము లేక ఈ చట్టము కాకుండా ఏదేని ఇతర శాసనము వలన ప్రభావము కలిగియున్న ఏదేని పత్రములో ఉన్నదానికి అసంగతముగా ఏమియున్నప్పటికినీ, ఈ చట్టము యొక్క నిబంధనలు ప్రభావము కలిగియుండును.

అనుసూచి-1ని సవరించుటకు అధికారము.

34.(1) పర్యావరణ రక్షణ మరియు ప్రకృతి వనరుల సంరక్షణ లక్ష్యమును దృష్టిలో నుంచుకొని పార్లమెంటుచే చేయబడిన ఏదేని ఇతర చట్టమును అనుసూచి-1లో చేర్చుటకు లేక అంతకు ముందే దానిలో నిర్దిష్టపరచబడిన ఏదేని చట్టమును తొలగించుటకు కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా అనుసూచి-1ని సవరించవచ్చును మరియు అట్టి అధిసూచన యొక్క ప్రచురణ తేదీ నుండి అట్టి చట్టము అనుసూచి-1లో చేర్చబడినట్లు లేక సందర్భానుసారముగా తొలగించబడినట్లుగా భావించబడవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయుటకు ప్రతిపాదించిన ప్రతి అధిసూచన యొక్క ప్రతిని ముసాయిదా రూపంలో పార్లమెంటు అధివేశనములో ఉన్నపుడు, దాని ప్రతియొక సదనము సమక్షమునందును, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను, ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. పైన తెలిపిన అధివేశనము ముగియుటకు ముందు, ఉభయ సదనములు అధిసూచనను జారీచేయుటకు అంగీకరించనట్లయితే లేక ఉభయసదనములు ఆ అధిసూచనలో ఏదేని మార్పును చేయుటకు అంగీకరించినట్లయితే, ఆ అధిసూచనను జారీచేయరాదు లేక సందర్భానుసారముగా అధిసూచనను ఉభయసదనములు మార్పుచేసిన రూపములో మాత్రమే జారీచేయవలెను.

నియమములు చేయుటకు అధికారము.

35.(1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధలను నెరవేర్చుటకు, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, నియమములు చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైన చెప్పిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము లేకుండాను, కేంద్ర ప్రభుత్వము, ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయములను నిబంధించుచూ నియమములను చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 4వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4)లోని ఖండము (ఎ) క్రింద ట్రిబ్యునలు సమక్షమున హాజరగుటకు హక్కుగల వ్యక్తుల కొరకైన నియమములు;

(బి) 4వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4)లోని ఖండము (బి) క్రింద దరఖాస్తులు, అపీళ్లను మరియు దరఖాస్తులు, అపీళ్లకు సంబంధించిన ఇతర విషయములను ఆకర్ణించుటకైన ప్రక్రియ;

(సి) 4వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4)లోని ఖండము (సి) క్రింద దరఖాస్తుల, అపీళ్ల ఏదేని తరగతి లేక తరగతులకు సంబంధించి దరఖాస్తులు మరియు అపీళ్లను ఆకర్ణించు సభ్యుల కనీస సంఖ్య;

(డి) ఛైర్-పర్సనుచే ఒక సమావేశపు స్థలము నుండి ఇంకొక సమావేశపు స్థలమునకు (సామాన్యమైన సమావేశపు స్థలముతో సహా) కేసుల బదిలీ;

(ఇ) 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) క్రింద ఎంపిక కమిటీ మరియు ట్రిబ్యునలు యొక్క న్యాయిక సభ్యుని మరియు నిపుణుడైన సభ్యుని నియామకపు రీతి;

(ఎఫ్) 9వ పరిచ్ఛేదము క్రింద ఛైర్-పర్సను, న్యాయిక సభ్యుడు మరియు నిపుణుడైన సభ్యునికి చెల్లించవలసిన జీతము, భత్యములు మరియు (పింఛను, గ్రాట్యుటీ మరియు ఇతర పదవీ విరమణ ప్రయోజనములతో సహా) ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు;

(జి) 10వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సను లేక న్యాయిక సభ్యునిపై ఆరోపణల పరిశీలనకైన ప్రక్రియ;

(హెచ్) 12వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద ట్రిబ్యునలు యొక్క అధికారులు మరియు ఇతర ఉద్యోగుల భర్తీ మరియు ఆ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ట్రిబ్యునలు యొక్క అధికారుల మరియు ఉద్యోగుల జీతములు, భత్యములు, ఇతర సేవాషరతులు;

(ఐ) 13వ పరిచ్ఛేదము క్రింద ట్రిబ్యునలు ఛైర్-పర్సనుచే వినియోగింపబడు ఆర్థిక మరియు పరిపాలనాపరమైన అధికారములు;

(జె) 18వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు లేక అపీలు ప్రరూపము, దానిలో ఉండవలసిన వివరములు, జతపరచవలసినదస్తావేజులు మరియు చెల్లించవలసిన ఫీజు;

(కె) 19వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4)లోని ఖండము (కె) క్రింద సివిలు న్యాయస్థానము యొక్క అధికారములను ట్రిబ్యునలు కలిగియుండుటకు సంబంధించిన ఏదేని విషయము;

(ఎల్) 24వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద పర్యావరణ సహాయనిధికి జమచేసిన నష్టపరిహారపు లేక సహాయపు మొత్తమునకైన రీతి మరియు ప్రయోజనములు;

(ఎమ్) 30వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి) క్రింద ఫిర్యాదు చేయుటకై నోటీసును ఇచ్చు రీతి;

(ఎన్) నియమముల ద్వారా నిర్దిష్టపరచబడినట్టి లేదా నియమముల ద్వారా నిబంధించుటకు అవసరమైన లేక అవసరమగు ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరితముగ పార్లమెంటు అధివేశనములో ఉన్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. అట్టి కాలావధి, ఒకే అధివేశనములోగాని, వరుసగా వచ్చు రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. అది అట్లు ఉంచబడిన అధివేశనము లేదా వెంటనే వచ్చు అధివేశనము లేక అనుక్రమ అధివేశనములు ముగియుటకు పూర్వము ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమమును చేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పుచేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును; అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

కొన్ని అనుశాసనములకు సవరణ.

36. ఈ చట్టపు అనుసూచి-IIIలో నిర్దిష్టపరచబడిన అనుశాసనములను దానిలో నిర్దిష్టపరచిన రీతిలో సవరించవలెను మరియు అట్టి సవరణలు, ట్రిబ్యునలు స్థాపించబడిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

చిక్కులను తొలగించుటకు అధికారము.

37.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుట యందు ఏదేని చిక్కు ఎదురైనచో కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో ఉత్తర్వును ప్రచురించుట ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి విధముగా ఆ చిక్కును తొలగించుటకు అవసరమని భావించునట్టి నిబంధనలను చేయవచ్చును:

అయితే, ఈ చట్టపు ప్రారంభపు తేదీ నుండి రెండు సంవత్సరములు ముగిసిన పిమ్మట, అట్టి ఏ ఉత్తర్వునుగాని చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తర్వు, దానిని చేసిన వెంటనే వీలైనంత త్వరగా పార్లమెంటు ఉభయసదనముల సమక్షములో ఉంచబడవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 1995లోని 27వది. 1997లోని 22వది.

38.(1) జాతీయ పర్యావరణ ట్రిబ్యునలు చట్టము, 1995 మరియు జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ చట్టము, 1997లు ఇందుమూలముగా రద్దు చేయబడినవి (ఇటు పిమ్మట రద్దు చేయబడిన చట్టముగా నిర్దేశింపబడును).

(2) అట్లు రద్దు అయినప్పటికినీ, సదరు చట్టముల క్రింద చేయబడినదేదైననూ లేక తీసుకొన్న ఏ చర్య యైనను ఈ చట్టపు తత్సంబంధమైన నిబంధనల క్రింద చేయబడిన లేక తీసుకున్న చర్యగా భావించబడవలెను.

(3) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 క్రింద జాతీయ హరిత ట్రిబ్యునలును స్థాపించిన మీదట, జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ చట్టము, 1997 యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన జాతీయ పర్యావరణ అపిలేటు ట్రిబ్యునలు విఘటన చేయబడును.

1997లోని 22వది.

(4) జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ చట్టము, 1997 యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన జాతీయ పర్యావరణ అపిలేటు ట్రిబ్యునలు విఘటన అయిన మీదట, సదరు జాతీయ పర్యావరణ అపిలేటు ట్రిబ్యునలు యొక్క ఛైర్-పర్సను, వైస్-ఛైర్-పర్సను మరియు సభ్యునిగా నియమించబడిన మరియు జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలు యొక్క స్థాపనకు ముందు అట్టి పదవిని నిర్వహించుచున్న ప్రతి ఇతర వ్యక్తి, వారి సంబంధిత పదవులను వెంటనే ఖాళీ చేయవలెను మరియు అట్టి ఛైర్-పర్సను, వైస్-ఛైర్-పర్సను మరియు సభ్యునిగా నియమించబడిన ప్రతి ఇతర వ్యక్తి అతని పదవీ కాలావధి లేక ఏదేని కాంట్రాక్టు సేవ నుండి సమయాత్పూర్వమే సమాప్తము చేసినందుకు ఏదేని నష్ట పరిహారమును కోరుటకు హక్కును కలిగియుండరు.

1997లోని 22వది.

(5) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 క్రింద జాతీయ హరిత ట్రిబ్యునలు స్థాపించిన లేక దానికి ముందు జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ చట్టము, 1997 యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ సమక్షమున పెండింగులో ఉన్న అన్ని కేసులు అట్టి స్థాపన మీదట, సదరు జాతీయ హరిత ట్రిబ్యునలుకు బదిలీ అగును మరియు జాతీయ హరిత ట్రిబ్యునలు అట్టి కేసులను ఆ చట్టము క్రింద దాఖలు చేయబడిన కేసులయినట్లుగా పరిష్కరించవలెను.

1997లోని 22వది.

(6) జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ యొక్క విఘటనకు ముందు డెప్యుటేషను ప్రాతిపదికపై జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థలో నియమిం చబడిన అధికారులు లేక ఇతర ఉద్యోగులు, అట్టి విఘటన మీదట వెంటనే మంత్రిత్వ శాఖ లేక సందర్భానుసారముగ శాఖలోని వారి మూల క్యాడర్‌కి తిరిగి పంపివేయబడుదురు.

(7) జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థలో కాంట్రాక్టు ప్రాతిపదికపై నియమించబడి మరియు అట్టి విఘటనకు ముందు అట్టి పదవులను కలిగియున్న అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, జాతీయ పర్యావరణ అపిలేటు ప్రాధికార సంస్థ యొక్క అట్టి విఘటన మీదట, వారి సంబంధిత పదవులను వెంటనే ఖాళీ చేయవలెను మరియు అట్టి అధికారులు మరియు ఇతర ఉద్యోగులు వారి కాంట్రాక్టు సేవ క్రింద పదవి నుండి సమయాత్పూర్వమే సమాప్తం చేసినందుకై మూడు నెలల జీత భ్యతములను లేక వారి మిగిలియున్న సేవా కాలావధికి జీతభత్యములు, ఈ రెండింటిలో ఏది తక్కువైనచో దానిని నష్టపరిహారంగా క్లెయిము చేయుటకు హక్కు కలిగి ఉందురు.

(8) రద్దు యొక్క ప్రభావమునకు సంబంధించి ఉప-పరిచ్ఛేదములు (2) నుండి (7)లలో నిర్దిష్టపరచబడిన ప్రత్యేక విషయములకై పేర్కొనిన వాటికి భంగకరమైనదిగా ఉండరాదు లేక సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదపు సాధారణ వర్తింపునకు భంగము కలిగించరాదు.

1897లోని 10వది.

## అనుసూచి - I

[పరిచ్ఛేదములు 14 (1), 15 (1), 17 (1)(ఎ), 17 (2), 19 (4)(జె)
మరియు 34 (1)లను చూడుము]

1. నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974;
2. నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) సెస్సు చట్టము, 1977;
3. అటవీ (సంరక్షణ) చట్టము, 1980;
4. వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981;
5. పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986;
6. సార్వజనిక దాయిత్వ బీమా చట్టము, 1991;
7. జీవ వైవిధ్య చట్టము, 2002

## అనుసూచి - II

[పరిచ్ఛేదములు 15 (4) మరియు 17 (1)లను చూడుము]

**నష్టమునకైన నష్టపరిహారము లేక సహాయమును క్లెయిము చేయుటకైన పద్దులు.**

(ఎ) మరణము;

(బి) శాశ్వత, తాత్కాలిక, పూర్తి లేక పాక్షిక అంగవైకల్యము లేదా ఇతర హాని లేదా అనారోగ్యము;

(సి) పూర్తి లేక పాక్షిక అంగవైకల్యము లేదా శాశ్వత లేక పాక్షిక అంగవైకల్యము వలన వేతనముల నష్టము;

(డి) హాని లేక అనారోగ్యము చికిత్స కొరకు ఖర్చు చేసిన వైద్య వ్యయములు;

(ఇ) ప్రైవేటు ఆస్తికి జరిగిన నష్టములు;

(ఎఫ్) బాధితులైన వ్యక్తులకు సహాయము, చికిత్స మరియు పునరావాసము కల్పించుటకై ప్రభుత్వము లేక ఏదేని స్థానిక ప్రాధికార సంస్థచే చేయబడిన వ్యయములు;

(జి) పర్యావరణపరమైన అథఃపతనము కొరకు నష్టపరిహారము మరియు పర్యావరణపు నాణ్యత పునఃరుద్ధరణతోసహా ఏదేని పరిపాలన లేక న్యాయిక చర్య లేక ఏదేని కీడు లేక నష్టమును పూడ్చుకొనుటకు ప్రభుత్వముచే చేయబడిన వ్యయములు;

(హెచ్) ఏదేని నష్టాన్ని కలుగజేసిన కార్యకలాపం లేదా దానికి సంబంధించి ప్రభుత్వం లేదా స్థానిక సంస్థకు ఉత్పన్నమయిన నష్టము;

(ఐ) పాడి పశువులు మరియు బరువులు లాగే పశువులు మరియు జల చరములతో సహా జంతు జాలమునకు జరిగిన ఏదేని కీడు, నష్టము లేక నాశనమునకు సంబంధించిన క్లెయిములు;

(జె) జలసంబంధ మొక్కల సంపద, పంటలు, కూరగాయలు, చెట్లు మరియు పండ్ల తోటలతోసహా వృక్ష సంపదకు జరిగిన ఏదేని కీడు, నష్టము లేక నాశనమునకు సంబంధించిన క్లెయిములు;

(కె) మట్టి, వాయు, జల, భూమి మరియు పర్యావరణ కాలుష్యంతో సహా పర్యావరణము నకు జరిగిన ఏదేని కీడు లేక నష్టమును పునరుద్ధరించడానికి అయ్యే వ్యయం కొరకైన క్లెయిములు;

(ఎల్) ప్రైవేటు ఆస్తి కానట్టి ఏదేని ఇతర ఆస్తికైన నష్టము మరియు నాశనము;

(ఎమ్) వ్యాపారము లేక ఉపాధి లేక రెండింటికైన నష్టము;

(ఎన్) అపాయకర పదార్థముతో నిర్వహించే ఏదేని కార్యకలాపం నుండి లేదా దానికి సంబంధించి ఉత్పన్నమగు, నష్టానికి ఏదేని ఇతర క్లెయిము.

## అనుసూచి - III

[36వ పరిచ్ఛేదమును చూడుము]

**కొన్ని అనుశాసనములకు సవరణ.**

### భాగము -1

**నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1974నకు సవరణ.**

(1974లోని 6వది)

క్రొత్త పరిచ్ఛేదము 33-బీని చొప్పించుట.

33-ఏ. పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

జాతీయ హరిత ట్రిబ్యునలుకు అపీలు.

"33-బీ. ఈ క్రింది వాటి వలన వ్యధితుడైన ఎవరేని వ్యక్తి,-

(ఎ) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటు తరువాత 28వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన అపిలేటు ప్రాధికార సంస్థ యొక్క ఉత్తర్వు లేక నిర్ణయము; లేదా

(బి) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటుతరువాత 29వ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వముచే జారీచేయబడిన ఉత్తర్వు; లేదా

(సి) జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటు తరువాత 33-ఏ పరిచ్ఛేదము క్రింద బోర్డుచే జారీచేయబడిన ఆదేశములు,

జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలుకు, ఆ చట్టము యొక్క నిబంధనలననుసరించి అపీలును దాఖలు చేయవచ్చును.".

### భాగము - II

**నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) సెస్సు చట్టము, 1977**

**(1977లోని 36వది)**

13వ పరిచ్ఛేదము నకు సవరణ.

1. 13వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)లో "అంతిమమైనదై ఉండును" అను పదములకు బదులుగా "13-ఏ పరిచ్ఛేదము క్రింద అపీలు దాఖలు చేయబడనిచో, అంతిమమైనదై ఉండును" అను పదములు, అంకెలు మరియు అక్షరములు ఉంచవలెను.

క్రొత్త పరిచ్ఛేదము 13-ఏ ని చొప్పించుట.

2. 13వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

జాతీయ హరిత ట్రిబ్యునలుకు అపీలు.

"13-ఏ. జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటు తరువాత, 13వ పరిచ్ఛేదము క్రింద అపిలేటు ప్రాధికార సంస్థచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయముచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలుకు, ఆ చట్టము యొక్క నిబంధనలననుసరించి అపీలును దాఖలు చేయవచ్చును.".

## భాగము - III

## అటవీ (సంరక్షణ) చట్టము, 1980నకు సవరణ.

(1980లోని 69వది)

2-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

2వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

.జాతీయ హరిత ట్రిబ్యునలుకు అపీలు.

"2-ఏ. జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటు తరువాత, 2వ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వము లేక ఇతర ప్రాధికార సంస్థచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయముచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలుకు, ఆ చట్టము యొక్క నిబంధనల ననుసరించి అపీలును దాఖలు చేయవచ్చును.".

## భాగము - IV

## వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టము, 1981నకు సవరణ.

(1981లోని 14వది)

31-బీ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

31-ఏ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

జాతీయ హరిత ట్రిబ్యునలుకు అపీలు.

"31-బీ. జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటు తరువాత, 31వ పరిచ్ఛేదము క్రింద అపిలేటు ప్రాధికార సంస్థచే చేయబడిన ఉత్తర్వు లేక నిర్ణయముచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలుకు, ఆ చట్టము యొక్క నిబంధనల ననుసరించి అపీలును దాఖలు చేయవచ్చును.".

## భాగము - V

## పర్యావరణ (పరిరక్షణ) చట్టము, 1986నకు సవరణ.

## (1986లోని 29వది)

5-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట. జాతీయ హరిత ట్రిబ్యునలుకు అపీలు.

5వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

"5-ఏ. జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక ఆ తరువాత, 5వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఏవేని ఆదేశములచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలుకు, ఆ చట్టము యొక్క నిబంధనల ననుసరించి అపీలును దాఖలు చేయవచ్చును.".

## భాగము - VI

## జీవ వైవిధ్య చట్టము, 2002 నకు సవరణ.

## (2003లోని 18వది)

52వ పరిచ్ఛేదము నకు సవరణ.

1. 52వ పరిచ్ఛేదములోని వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపులను చొప్పించవలెను, అవేవనగా:-

"అయితే ఇంకనూ, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున మరియు అప్పటి నుండి ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు వర్తించదు:

అంతేకాకుండా, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమునకు ముందు ఉన్నత న్యాయస్థానము సమక్షమున పెండింగులో నున్న ఏదేని అపీలు, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద జాతీయ హరిత ట్రిబ్యునలు స్థాపించబడనట్లుగా ఉన్నత న్యాయ స్థానముచే ఆకర్ణించబడుటను కొనసాగించి పరిష్కరించవలెను.".

52-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట. జాతీయ హరిత ట్రిబ్యునలుకు అపీలు.

2. 52వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:-

"52-ఏ. జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క ప్రారంభమున లేక అటు తరువాత, ఈ చట్టము క్రింద ప్రయోజనము పంచుకొను ఏదేని నిర్ధారణ లేక జాతీయ జీవ వైవిధ్య ప్రాధికార సంస్థ లేక రాజ్య జీవ వైవిద్య బోర్డు యొక్క ఉత్తర్వుచే వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, జాతీయ హరిత ట్రిబ్యునలు చట్టము, 2010 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన జాతీయ హరిత ట్రిబ్యునలుకు, ఆ చట్టము యొక్క నిబంధనల ననుసరించి అపీలును దాఖలు చేయవచ్చును.".